మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 22 జూలై 2024 పేజీలు 8

# జూరాలకు కొనసాగుతున్న వరద

## - 22 గేట్లు ఎత్తివేత, కృష్ణమ్మ పరవళ్ళు





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ప్రాంతం నుండి వస్తున్న నీటి వరుద జూరాలలో కొనసాగుతుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని దరూర్ మండలంలోని రేవులపల్లి వద్ద జూరాల ప్రాజెక్టు వరుద నీటితో కళకళలాడుతుంది. అలమట్టి, నారాయణపూర్ డ్యాంల నుండి దిగువ ప్రాంతానికి నీటి ప్రవాహం కొనసాగుతుండడంతో జూరాల వద్ద కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది. ప్రాజెక్టు అధికారులు జూరాల జలాశయం 22 గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. ప్రస్తుత నీటి మట్టం 317.040 మీ., ప్రస్తుత నీటి నిల్వ 6.805 టియంసిలు, గరిష్ట నీటిమట్టం 318.516 మీ. గరిష్ట నీటి నిల్వ సామార్థ్యం 9.657 టియంసిలు నమోదైంది. ఇదిలా ఉండగా 22 గేట్లను ఎత్తి దిగువ ఉన్న శ్రీశైలం వైపు నీటిని వదులుతున్నారు. ప్రస్తుతం జూరాల వద్ద లక్ష 11 వేల క్యూసెక్కులు ఇన్‌ఫోగా నమోదు కాగా లక్ష 19వేల 253 క్యూసెక్కూ నీటిని వదులుతున్నారు. జూరాల వద్ద నీటి వరుద కొనసాగుతుండడంతో నిండు కుండలా మారింది

# బాబా వారి సంపూర్ణ ఆశీస్సులు మనందరిపై ఉండాలి

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్ :** గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం మహబూబ్ నగర్ పట్టణంలోని లక్ష్మీ నగర్ కాలనీలో కొలువైన శ్రీ రాజరాజేశ్వరి మాత, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాల్లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరిపైన ఆ షిరిడి సాయిబాబా ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, మాజీ కౌన్సిలర్ గంజి ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు రాఘవ రెడ్డి, భూషణ్ పాండే, గన్నోజు చంద్రశేఖర్, పోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటితో ఇందిరా కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## - అధికారులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశం
## - ఫోన్ కాల్ కు తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరాకాలనీ వాసులకు ఎర్రగట్టు కుంట వరద నీటితో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీకి చెందిన ఓ మహిళా ఆదివారం ఉదయం ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఫోన్ లో సమాచారం ఇచ్చారు. అందుకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఎర్రగట్టు కుంట దగ్గరకు వెళ్లి అక్కడ జరుగుతున్న అత్యవసర పనులను పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కుంటలోని నీరు కాలనీలోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ , అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గత పాలకులు చేసిన పనులకు ఇందిరాకాలనీ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్, బొంబాయి మన్యంకొండ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో విద్యకు సువర్ణాధ్యాయం

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** తెలంగాణ లో విద్యకు సువర్ణాధ్యాయం అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్ లో పీఆర్టీయు ఆధ్వర్యంలో జరిగిన "ప్రభుత్వానికి కృతజ్ఞత సభ" లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ లో మార్పు కోసం ప్రజలు ఓట్లు వేసింద్రు అలాగే ప్రభుత్వంలో పనిచేసే ప్రతి ఒక్కరూ మార్పు కోరి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారని ఆయన చెప్పారు. అందుకే తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకే ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు పూర్తి స్థాయిలో ఎవరి ప్రమేయం లేకుండా స్వేచ్ఛగా పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా ఎప్పుడైనా ముఖ్యమంత్రి ని, మంత్రులను కలిసి సమస్యల తెలియజేయవచ్చు అని ఆయన చెప్పారు. సియం స్పష్టమైన ఆదేశాల మేరకు మొన్న జరిగిన పదోన్నతులు , బదిలీల విషయంలో ఎవరు కూడా బలవంతం చేయలేదని పూర్తిగా పారదర్శకంగా అధికారుల చేత చేయడం జరిగింది అని, భవిష్యత్తు లో జరిగే ఎలాంటి పదోన్నతులు, బదిలీల విషయంలో మా ప్రమేయం ఉండదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ను విధ్వంసం చేసి నోళ్ళు, తెలంగాణ ఆకాంక్షను దెబ్బతీసి నోళ్ళు ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమం స్ఫూర్తి తో. వివిధ వేదికల ద్వారా అయితే మనం మన ఆకాంక్ష నెరవేర్చుకున్నామో అలాగే ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు చేరవేయడానికి ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. విమర్శలు చేస్తే ప్రతి విమర్శను సంతోషంగా స్వాగతిస్తామని, స్వీకరిస్తామని, అధికారికంగా విమర్శలు చేస్తే ఎలాంటి చర్యలు ఉండవని ఆయన స్పష్టం చేశారు. సాంకేతిక పెరిగిందని, భవిష్యత్తు లో ఉపాధ్యాయులకు కూడా ఉత్తమ శిక్షణ ఇప్పించి దృశ్య శ్రావణ ద్వారా నాణ్యమైన విద్యను ప్రతి పాఠశాలలో అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారని ఆయన తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని, విద్యార్థులను నిష్ణార్థులగా తయారు చేయాలని ఆయన సూచించారు. కనీవినీ ఎరుగని రీతిలో 24,600 ఉపాధ్యాయులకు పదోన్నతులు, 68 వేల మంది ఉపాధ్యాయులకు స్థానచలనం చేయడం జరిగింది అని ఇది చరిత్ర అని ఆయన స్పష్టం చేశారు. నాయకుడు అనేవాడు హర్షవర్ధన్ రెడ్డి లాగా ఉండాలని, నాయకత్వం కోసం కాకుండా టీచర్లకు ఉన్న సమస్యకు పరిష్కారం కోసమే హర్షవర్ధన్ నాయకుడు అయ్యారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, గద్వాల జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సరితమ్మ , పీఆర్టీయు వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి, శ్యాంబాబు, రాజేందర్ రెడ్డి, గట్ట వెంకట్ రెడ్డి, దూకుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల అందాలు వీక్షణ- అక్కమహాదేవి గుహల సందర్శన

## - ఆకట్టుకున్న అక్కమహాదేవి గుహలు - నల్లమల పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి చర్యలు - అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల ,మేజర్ న్యూస్ :** నల్లమల ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచుటకు ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అమ్రాబాద్ అభయారణ్యంలో వెలసిన అక్క మహాదేవి రాతి గుహలను సందర్శించారు. శ్రీశైలం రిజర్వాయర్ బ్యాక్ వాటర్ గుండా పాతాళ గంగ నుండి బోటింగ్ ద్వారా దట్టమైన అడవులు, ఎత్తైన కొండలు, కృష్ణానది అందాలను వీక్షిస్తూ గుహల సమీప ప్రదేశానికి చేరుకున్నారు. ఆకట్టుకునే విధంగా ఉన్న అక్కమహాదేవి గృహ ప్రవేశ ద్వారం గర్భగుడిని సందర్శించడానికి గుహలోకి ఆయన నడిచి వెళ్లారు. అక్కమహాదేవి గుహల ప్రవేశ ద్వారం వద్ద కపాల భైరవ, వీరభద్ర ,మైససుర మర్దిని, మధ్య యుగానికి చెందిన అనేకమూర్తులను సందర్శించారు. తెలంగాణకు ఉత్తరం వైపున శ్రీశైలం క్షేత్రానికి వాయువ్య దిశలో కృష్ణా నదికి ఎగువన గల నల్లమల అడవుల్లో అతి విశాలమైన రాతి గుహల్లో సుదీర్ఘకాలం తపస్సు చేసిన 12వ శతాబ్దపు కర్నాటకలోని వీర శైవ భక్తి ఉద్యమంలో ప్రముఖురాలు, తత్వవేత్త అక్కమహాదేవి విగ్రహాన్ని దర్శించుకొని పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దట్టమైన నల్లమల అడవుల్లోని ప్రకృతి అందాలను తనివి తీరా ఆస్వాదించేందుకు ఎక్కడో పరుగులు పెట్టాల్సిన పనిలేదని నల్లమల అటవీ ప్రాంతంలో ఆకట్టుకునే జలపాతాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు కనువిందు చేసే ప్రకృతి అందాలెన్నో ఉన్నాయని అన్నారు. సహజ సిద్ధంగా ఏర్పడిన అక్క మహాదేవి గుహలు పర్యాటకులకు ఎంతో ఆకట్టుకుంటుందని అన్నారు ముఖ్యంగా ఈ గుహల ప్రవేశద్వారం పై ఉన్న సహజ శిలాతోరణం అద్భుతమని అన్నారు. భూమికి 200 అడుగుల ఎత్తులో సుమారు 250 అడుగుల పొడవు, 16 అడుగుల వెడల్పు, 6 అడుగుల మందంతో ఎలాంటి ఆధారం లేకుండా నిలిచి ఉన్న శిలాతోరణం దేశంలోనే అతి పెద్ద శిలాతోరణాల్లో ఒకటిగా చెప్పొచ్చని అన్నారు. మొత్తం ఆరు గుహలు ఉండగా మధ్యన మధ్యన ఉన్న గుహలో అక్క మహాదేవి తపస్సు చేయడం ద్వారా ఈ గుహలకు అక్కమహాదేవి గుహలని పేరు వచ్చిందని, కొన్నాళ్ల తర్వాత శివ భక్తురాలైన అక్కమహాదేవి ఈ గుహలకు సమీపంలోని కదలి వనంలో ఆ శ్రీశైల మల్లికార్జునకి అంకితమై అయినట్లు చారిత్రక ఆధారాల వల్ల తెలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షిస్తూ భవిష్యత్ తరాలకు తరగని సంపదగా అందించటకు చర్యలు చేపట్టిందని తెలిపారు. నల్లమల ప్రాంతం అటవీ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంలో భాగంగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మంత్రులు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలతో కలిసి ఇటీవల నల్లమల అటవీలోని వివిధ ప్రాంతంలను సందర్శించారని గుర్తు చేశారు. మౌలిక సదుపాయాలను కల్పించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం దశలవారీగా చర్య చెప్పటనున్నట్లు తెలిపారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
22 జూలై 2024

## కే ఎల్ ఐ కాల్వ ద్వారా సాగు నీటిని విడుదల చేయాలి.. మాజీ ఎంపీపీ రాంరెడ్డి.



**వెల్దండ, మేజర్ న్యూస్ :** కే ఎల్ ఐ కాల్వ ద్వారా సాగు నీటిని వెంటనే విడుదల చేయాలని మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో స్థానిక బి. ఆర్.ఎస్ నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక. ఇతర రాష్ట్రాలలో భారీగా వర్షం కురుస్తున్నందున కృష్ణానది. తుంగభద్ర, జూరాల ప్రాజెక్టుల నుండి ద్వారా ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న ప్రాజెక్టులకు నీరు విడుదల చేయాలని ఆయన కోరారు అదేవిధంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కె.ఎల్.ఐ కాల్వ ద్వారా ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న రైతాంగానికి సాగునీరు సకాలంలో అందించి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్. మాజీ ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి కడారి కృష్ణయ్య. నాయకులు జోగయ్య. రవికుమార్. లతోపాటు కార్యకర్తలు.నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైస్ మిల్లు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలో రైస్ మిల్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు, సమావేశానికి వెంకటేష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైస్ ,ఆయిల్, పారా బాయిల్డ్ మిల్ లలో కార్మికులు , హమాలీ కూలీలు మూడు లక్షల మంది వివిధ రంగాలలో పనిచేస్తున్నారని తెలిపారు, నేటికీ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. దీంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి త్వరలో ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి కార్మికుల సంక్షేమానికి పాటుపడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా కార్మికులకు కనీస వేతనం రూ . 26 వేలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం లో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు పి.అరుణ్ కుమార్, కార్మికులు సాయిబాబా, ఆంజనేయులు, గాన్సీరాం, మల్లేష్, మౌలాల్, శీను, వెంకటయ్య వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన వెంకట్రావుపేట ఎల్లయ్య శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొట్ర సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం నిత్య సరుకులు అందజేశారు. సేవా సమితి ఆధ్వర్యంలో రూ 10 వేలు నిత్యావసర సరుకులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ 8 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు నాగరాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి శ్రీనివాస్ యాదవ్. మల్లయ్య. రవి. బషీర్. వెంకటయ్య. వీరేందర్ బాలరాజు. దస్తగిరి. మల్లేష్ పాల్గొన్నారు.

## దేవరకద్ర లో కురుస్తున్న ముసురు వర్షం పంట పొలాల్లో నిమగ్నమైన రైతన్నలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలంలోని కురుస్తున్న ముసురు వర్షం గత వారం రోజులు గా ఎడతెరుపు లేకుండా పడుతున్నది. వర్షం కురవడంతో పంట పొలాల్లో నిమగ్నమైన రైతన్నలు పొలం పనుల్లో బిజీ బిజీగా నాగల దున్నడం వరి నాట్లు వేయడం ముమ్మరంగా కొనసాగించుకుంటున్నారు.ఈ సరైన పంటలు బాగా పండి వర్షాలు బాగా కురవాలని రైతనలు కోరుకుంటున్నారు. మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కూడా మూమర0గా పంట పొలాలలో రైతన్నలు మహిళలు పంట పొలాల వైపు పాయన మవుతున్నారు.

# ప్రజా పాలనలోనే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం

### - కృతజ్ఞత సభలో తెలంగాణ పిఆర్టియు వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రజా పాలనలో నే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం లభించిందని పి ఆర్ టి యు వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగులు ఎన్నో రోజులపాటు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు వంటావార్పు కార్యక్రమం, రాస్తారోకోలు అదేవిధంగా 42 రోజులపాటు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు అలా కష్టపడి తీసుకున్న తెలంగాణలో గత ప్రభుత్వం ఉపాధ్యాయుల ఒక్క సమస్య కూడా పరిష్కరించలే క పోగా శాఖా పరమైన నిర్ణయాలు కూడ తీసుకోలేకపోయింది అన్న విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో ఉపాధ్యాయ ఉద్యోగుల పదోన్నతులు, బదిలీలు ఏ విధమైన సమస్య లేకుండా సత్వరంగా చేశారన్నారు. అదేవిధంగా ప్రత్యేకంగా అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో బడులు తెరిచేలోపే బడిలో వచ్చిన మరమ్మత్తులు, వసతుల కొరకు నిధులు కేటాయించి పని చేయించడం జరిగిందన్నారు. ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు మునుముందు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు. ఇవే కాకుండా మొత్తం విద్యాశాఖలోని ఉపాధ్యాయుల అందరి సమస్యలకు సంబంధించి సమస్యలతో కూడుకున్న ఒక వినతి పత్రాన్ని ఎమ్మెల్యేల సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అదేవిధంగా ఈ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో చేయనటువంటి అన్ని సమస్యలను ఈ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో తప్పకుండా నెరవేరుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,వాకిటి శ్రీహరి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సరిత తదితరులు పాల్గొన్నారు.

## కే ఎల్ ఐ కాలువ స్థలాని కబ్జా చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి

### - రియల్ ఎస్టేట్ వ్యాపారి వేముల శ్రీనివాస్ పై చర్య తీసుకోవాలిలి
### - కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ డిమాండ్



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** కేఎల్ఐ కాల్వ స్థలాన్ని కబ్జా చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి వేముల శ్రీనివాస్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు ఆదివారం మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో పర్యటించిన ఆయన నష్టపోయిన రైతులతో మాట్లాడి ధైర్యం ఉండి పోరాటం చేయాలని ధైర్యం నింపారు ఈ సందర్భంగా ఆవులనుకుంట చెరువు కబ్జా సమస్యపై మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారి వేముల శ్రీనివాస్ పేదల భూములు బోర్లను చెరువు కుంట కబ్జా చేయడం సరైనది కాదని తక్షణమే జిల్లా కలెక్టర్ ఎస్పీలు. వేముల శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారులి నంది వడ్డేమాన్ గ్రామం శికం భూమి సర్వేనెంబర్ 381లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి అక్రమంగా ఆక్రమించుకొని సర్వే అధికారులతో కుమ్మక్కై రైతులు వేసుకున్న బోర్లు వచ్చే విధంగా సర్వే చేయించుకున్నాడని అన్నారు కే ఎల్ ఐ పక్కనంగా బాట వెళ్లకుండా ప్రభుత్వ ఆక్రమించి ఫినిషింగ్ చేయడం గేటు ఏర్పాటు చేయడం సరైనది కాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దౌర్జన్యంగా బోర్లు గుంజుకోవడం జరిగింది కేఎల్ఐ కాల్వ ప్రభుత్వం డబ్బులు చెల్లించిన వేముల శ్రీనివాస్ అనే వ్యక్తి కాలువ దగ్గర ప్రజలు రాకపోకలు పోకుండా ఫినిషింగ్ ఏర్పాటు చేసి గేటు పెట్టడం జరిగింది అలా పెట్టడం వల్ల ప్రభుత్వ సొమ్ము ఆక్రమణకు గురి చేస్తున్నాడని నెల రోజుల నుండి పోలీస్ రెవెన్యూ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు గ్రామ దళితులు ఫిర్యాదు చేసిన పరిష్కారం చూపకపోవడం చాలా దారుణం అని అన్నారు గత ప్రభుత్వంలో కాకతీయ మిషన్ కింద ఊట కుంట నిర్మాణం చేపట్టిన(ఆవు లోని కుంట) చెరువును వేముల శ్రీనివాస్ ధ్వంసం చేసి చేయడం జరిగింది వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అధికారులు స్పందించకుంటే కెవిపిఎస్ తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు ఎస్టీల రైతుల భూములు పేదరికం ఆసరా చేసుకొని వాళ్ళ భూములు గుంజుకోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు వేముల శ్రీనివాసులు తన రాజకీయ పలుకుబడి చూసుకొని రైతులను బెదిరిస్తున్నాడని అది సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బక్క కృష్ణ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శివరాం జిల్లా ఉపాధ్యక్షులు పర్వతాలు గారు సిఐటియు,,, కోశాధికారి అశోక్ గ్రామస్తులు కృష్ణ వీరస్వామి చిన్న కుర్మ శ్రీనివాస్ రత్నయ్య సుబ్బయ్య శేఖర్ రమేష్ రాములు కుమార్ బంగారయ్య శాంతయ్య లక్ష్మయ్య చంద్రాయ వేంకటయ్య. తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరం

### - భావితరాలకు ఆక్సిజన్ అందించేందుకు మొక్కలు నాటాలి
### - స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు కృష్ణ సాగర్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మొక్కలు నాటడం భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరమని స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు కృష్ణ సాగర్ అన్నారు. వనపర్తి పట్టణ పరిధిలోని వాకిటి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం మెట్టుపల్లి 6వ వార్డులో గ్రామస్తులు మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేసి 1411 మొక్కలు నాటారు. అనంతరం కృష్ణ సాగర్ మాట్లాడుతూ... భావితరాలకు రానున్న రోజుల్లో ఆక్సిజన్ కావాలంటే చెట్లు కావాలని, చెట్లతోనే ఆక్సిజన్ లభిస్తుందని ఆయన అన్నారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్ రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి నీళ్లు ఎక్కడ నిలవకుండా చూడాలని ఆయన అన్నారు. చెట్లను నరకవద్దని గ్రామస్తులకు సూచించారు. అంతకుముందు మెట్టుపల్లి గ్రామస్తులు కృష్ణసాగర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆంజనేయులు,సింగనమోని రాఘవేంద్ర, రంగం మాసన్న, గోకం నరసింహ, సింగన మోని గోపాల్, సంగనమోని రవి, రంగం రమేష్, సుగురు శాంతన్న, బాలయ్య, సుగురు చెన్నయ్య, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో 23 న బోనాలు ముస్తాబవుతున్న అమ్మవారి ఆలయం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని ఈనెల 23వ తేదీ మంగళవారం నాడు బోనాల పండుగ సందర్భంగా నేడు స్థానిక పోచమ్మ అమ్మవారి ఆలయం పరిశుభ్రంగా కడుగుతూ ఏర్పాట్లకు సిద్ధం చేస్తున్నారు ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున జరిగే బోనాల పండుగ వేడుకలు ఈ సంవత్సరం కూడా ప్రశాంతంగా జరుపుకోవాలని గ్రామ పెద్దలు గ్రామస్తులు కోరుతున్నారు బోనాల పండుగ వేడుకల సందర్భంగా అమ్మవారి ఆలయం పరిశుభ్రంగా కడుగుతూ ఈరోజు రేపు అన్ని రకాలుగా రంగులు వేసి ఏర్పాటు చేస్తామని గ్రామ పెద్దలు ప్రజలు తెలిపారు.

## ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన.. సరిత తిరుపతయ్య



**గద్వాల మేజర్ న్యూస్:** సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుల అడుగుజాడల్లో నడుస్తూ, కార్యకర్త స్థాయి నుంచి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ (ఏఐసిసి) అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి జన్మదిన సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతుబీమా కోసం దరఖాస్తు

**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రలో రైతులు ఎవరైనా కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారో వారు రైతుబీమా కోసం తేది 28.06.2024 నాటికి రిజిస్ట్రేషన్ అయిన వారి డేటా ధరణి పోర్టల్ నుండి వ్యవసాయ శాఖకి అందింది. కావున మీ వయస్సు 18-59 (14.08.1965 - 14.08.2006) సంవత్సరాల మధ్య ఉన్నట్లైతే ఆగస్టు 4వ తేది లోగా మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని రైతు వేదికలో కలిసి రైతుబీమాకి దరఖాస్తు చేసుకోగలరు..

దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు:-

1. రైతుబీమా దరఖాస్తు ఫారం,
2. పట్టాపాస్ బుక్ జిరాక్స్,
3. ఆధార్ కార్డ్ జిరాక్స్,
4. నామిని ఆధార్ కార్డ్ జిరాక్స్

పట్టాదారు స్వయంగా మీ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి రైతుబీమా కొరకు దరఖాస్తు చేసుకోగలరు.

నోట్: ఇది వరకు చేసుకున్న రైతుబీమాలో తప్పుల సవరణకు మరియు నామిని చనిపోయిన లేదా ఇతర కారణాల వలన వివరాలు మార్చడానికి ఈ నెల 30-07-2024 వ తేదీ వరకు అవకాశం కలదు. ఇది వరకే దరఖాస్తు చేసుకున్న రైతులు మరల దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదు

మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్రీలత తెలిపారు.

## గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని సన్మానించిన రాయచూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** రాయచూరు జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రవి బోస్ రాజ్ గృహం నందు ఇటీవలే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేరిన శుభ సందర్భంగా రాయచూర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి బోస్ రాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువా కప్పి గజమాలతో ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాయచూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2006 2007 సంవత్సరంలో ఎస్ఎస్సీ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వపు విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా చదువుకున్న పాఠశాలలో అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ గడిపారు అనంతరం మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్లో నిర్వహించిన సమావేశంలో పాఠశాలలు చదువు చెప్పిన ఉపాధ్యాయులు. వెంకట్ రెడ్డి సార్. శ్రీనివాస్ చారి. రమేష్ సార్. చెన్నయ్య. పద్మ. యాదయ్య. వెంకటయ్య. భాస్కర్ రావు.లకు శాల్వాలతో పూలమాల ఘనంగా సన్మానించారు అనంతరం విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఈ కార్యక్ర మంలో.దేవేందర్.సాయి.శివ.అరిఫ్. బాబా. సద్దాం. అయుబ్. రమేష్ .రవి. మల్లేష్. బలరాజు.అంబేద్కర్ తదితులు పాల్గొన్నారు

## బాధితులకు అండగా ఉంటా : - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్ :** గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు హన్వాడ మండలం టంకర గ్రామంలో కూలిపోయిన ఇండ్లను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. అనంతరం బాధితులతో ఆయన మాట్లాడి వివరాలు తెలుసుకుని పరామర్శించారు. ఎవరు కూడా పాత ఇండ్లల్లో నివాసించరాదని, ఆపదలు చెప్పిరావని ఆయన ప్రజలను హెచ్చరించారు. కాబట్టి ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. బాధితులకు అండగా ఉంటానని ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. నిర్వాసితులను పునరావాస కేంద్రాలలో ఉంచి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో నిర్వాసితులకు వంట పాత్రలు, వంట సామాగ్రి, తాటిపర్తి, బెడ్ షీట్లు పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ సంస్థ, ఎక్కడైతే ప్రజల బాధలు, కష్టాలు, సమస్యలు ఉంటాయో అక్కడ ప్రత్యక్షం అయ్యి వారికి సహాయం చేస్తుంది అని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థను అభినందించారు. ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ కిష్ట్యానాయక్ , నయాబ్ తహసీల్దార్ ఖలీద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్, మండల మహిళా అధ్యక్షురాలు నవనీత నర్సింహులు, రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, మేనేజర్ నర్సింహులు, బుద్ధారం సుధాకర్ రెడ్డి వేముల కృష్ణయ్య, వెంకటయ్య, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ప్రాంతీయ ఎన్నికల్లో బిజెపి కీలకంగా మారుతుంది

### - బిజెపిఎర్రవల్లి మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు.



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం లో ఆదివారం బిజెపి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ అలంపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజగోపాల్ పాల్గొన్నారు. మండల కార్యవర్గ సమావేశం లో రాజగోపాల్ మాట్లాడు తు కేంద్రం ప్రభుత్వం మూడవ సారి అధికారం లోకి వచ్చిన సందర్భంగా మొట్టమొదటగా మండలం కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు పార్లమెంట్ ఎన్నికల్లో ఎర్రవల్లి మండలం లో మెజారిటీ ఇచ్చిన%శీ%దుకు అభినందనలు తెలిపారు రాబోయే ప్రాంతీయ ఎన్నికలో బీజేపీ భారీగా విజయంసాధించే విధంగా కార్యకర్తలు అందరూ కష్టపడి ఇష్టం తో పనిచేయాలి అదే విధంగా నరేంద్ర మోడీజీ ఇస్తున్న టు వంటి ప్రతి పథకాలు ప్రజల లోకి తీసుకొని వెలలి రాబోయే లోకల్ ఎన్నికల్లో పోటి చేసి గెలిచే విధంగా పోరాడాలి అని చెప్పడం జరిగింది అదేవిధంగా ఈరోజు గురు పౌర్ణమి సందర్బంగా కొందండాపురం గ్రామం లో వాల్మీకి మహర్షి విగ్రహనికి పూలమాల వేసి కొబ్బరి కాయ కొట్టరు ఈకార్యక్రమంలోజిల్లా ఉప అధ్యక్షులు కేకే రెడ్డీ మండల అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి. ఎర్రవల్లి మండల సీనియర్ బిజెపి నాయకులు రాజేష్ సాగర్. ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మండలం బీజేవైఎం అధ్యక్షులు మహీంద్రా నాయుడు కిసాన్ మోర్చా మండలం అధ్యక్షుడు గోవర్ధన్ మండలం కార్యదర్శి నరేష్ మహేష్ పోలింగ్ బూత్ అధ్యక్షుడు నవీన్ హరి పరుశరామ్. నరసింహ వెంకట్రాం రెడ్డి శ్రీనివాస్ రెడ్డీ పరుశరామ్ రాముడు నవీన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా గంగారాం నాయక్



**మహబూబ్‌నగర్ టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా గంగారాం నాయక్ ఎన్నికైయ్యారు. గోపాల్ నాయక్ రాజీనామాతో ఆదివారం కొత్త అధ్యక్షున్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. గౌరవ అధ్యక్షునిగా దేవిజ నాయక్, అధ్యక్షునిగా గంగారాం నాయక్, ప్రధాన కార్యదర్శిగా శుభాష్ రాథోడ్‌లను ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్య నిర్వాహక అధ్యక్షుడిగా హన్మంతు నాయక్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా గిరిజన సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్, ప్రధాన కార్యదర్శి యాదగిరి నాయక్ సంఘం నాయకులు బహదూర్ నాయక్, బాలు మహేంద్ర నాయక్, కిషన్ నాయక్, అంజయ్య నాయక్, శంకర్ నాయక్, గోపాల్ నాయక్, ఆనంద్ నాయక్, శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, కిషన్ నాయక్, గంగ్యానాయక్, గణేష్ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవిజ నాయక్, అథిరం నాయక్ మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన అయిదు డిఎలను పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, పిఆర్‌సిని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## జూరాల ప్రాజెక్టుకు సందర్శకులు తాకిడి



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శని జూరాల ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరుగులు పెడుతున్నది. జూరాల ప్రాజెక్టు నుండి 17 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నీటిని వదిలారు దీనిని తిలకించడానికి వచ్చిన సందర్శకులు సెల్ఫీలు తీసుకుంటూ యువత మరియు పిల్లలు పెద్దలతో సహా అంతా కలిసి జూరాల ప్రాజెక్టును సందర్శించారు. సెలవు రోజు కావడంతో గేట్ల వద్ద ఉండి ప్రాజెక్టు పై నీటిని చూస్తూ సరదాగా గడిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుంచి కాకుండా పక్కన కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా సందర్శకులు వస్తున్నారు గతంలో నదిలో నీరు లేక విలవిల బోయిన కృష్ణమ్మ ప్రస్తుతం వరదతో చూపరులను ఆకట్టుకుంటుంది. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నిండుకుండలా సందర్శకులకు దర్శనమిచ్చినది. ఎగువ నుంచి ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయడంతో కృష్ణ నది పర్వాలు తొక్కుతూ ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు చేరుకున్నాయి దీనిని తిలకించడానికి వేలాది మంది సందర్శకులు వస్తున్నారు. యువత సెల్ఫీలు తీసుకుంటూ వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. యువత స్నేహితులతో కలిసి సరదాగా గడిపారు. వరద ఉధృతి పెరగడంతో జూరాల అందాలను తిలకించేందుకు పర్యాటకులు తరలివచ్చారు.

## పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

### - సిపిఎం జిల్లా నాయకులు డి ఈశ్వర్




**మేజర్ న్యూస్, పెంట్లవెల్లి :** పెంట్లవెల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల నాయకులు ఎస్ హన్మ%శీ%తు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు డి ఈశ్వర్ మాట్లాడుతూ పెంట్లవెల్లి మండల కేంద్రంతో పాటు జటప్రోలు గోపాలపురం సింగవరం కొండూరు యంగంపల్లి తాండ తదితర గ్రామాల్లో ఇండ్ల స్థలాల సమస్య తీవ్రంగా ఉందని అర్హులైనటువంటి వారికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రేషన్ కార్డు లేక ప్రభుత్వ అందించే అనేక సంక్షేమ పథకాల్లో రేషన్ కార్డు తప్పనిసరి కాబట్టి తక్షణమే రేషన్ కార్డులను పంపిణీ చేయాలని రైతు రుణమాఫీ అందరికీ మాఫీ చేయాలని లేని పక్షంలో ప్రజలందరిని సమీకరించి దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేస్తా మనీ ఆయన అన్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పని చేసి నేటికీ రెండు నెలలు గడుస్తున్నా పని చేసినటువంటి వారికి డబ్బులు చెల్లించలేదని ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి డాక్టర్లు గ్రామాల్లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి ప్రజలు రోగాల బారిన పడకుండా వారికి వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బండారు శ్రీనివాసులు, తిమ్మ స్వామి రాజు, గోవిందమ్మ, వెంకటస్వామి, సురేష్, పరమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గురు పౌర్ణమి లో భాగంగా భగవద్గీత పారాంశం విజయోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సింగారం పీఠాధిపతి శివ స్వామి,గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు భజన మండలి వివిధ గ్రామాల భక్తులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఒక వ్యక్తిని మనిషిగా తీర్చిదిద్దేది గురువే: బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు



**ఐజ.మేజర్ న్యూస్ :** గురు పౌర్ణమి సందర్భంగా, భారతదేశాన్ని విశ్వ గురువుగా మార్చడానికి మోడీ కల సహకారం చేయుటకు బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎస్.రామచంద్ర రెడ్డి వారి బృందం కలిసి అయిజలో గల అయ్యప్ప స్వామి గుడి ఆవరణంలో ఆధ్యాత్మిక, సంస్కృత, వేద పాఠశాలల, కలలు , సంగీతం, నృత్యం, కలరి పట్టు వంటి యుద్ధం కలలవారికి సన్మానించడం జరిగింది.మరుగున పడినటువంటి కళాకారులను గుర్తించి, వారికి సన్మానించడం జరిగింది. గ్రామ గ్రామాన మరణ పడినటువంటి కళాకారులను గుర్తించే పనిలో భారతీయ జనతాపార్టీ ఎప్పుడు ముందుంటుంది. అలాగే భగవాన్ వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి,భారతదేశం ఎప్పుడు విశ్వగురు స్థానంలో ఉండాలని అందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కళాకారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జరిగిన బాబా వారికి పంచామృత అభిషేకం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా శ్రీనివాస కాలనిలో అమృత సాయిబాబా మందిరంలో అంగరంగ వైభవంగా బాబా వారికి పంచామృత అభిషేకం పాలాభిషేకం అష్టోత్తర శతనామావళి హారతి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నాడం తో పాటు టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు కుటుంబ సమేతంగా బాబా వారి అభిషేకము హారతిలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని బాబావారి అన్నప్రసాదాలు స్వీకరించారు. ఇంత మంచి కార్యక్రమం భక్తులకు అందించినందుకు ఆలయ కమిటీ వారికి బాబా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని పలువురు భక్తులు కోరుకున్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వడ్వాట్ గ్రామంలో గురువు నర్సిములు గృహంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గురు పౌర్ణమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం గురువు నరసింహులు మాట్లాడుతూ గురువులకు గురువు ఆరుగురు వ్యాస మహా ఋషి యొక్క పుట్టినరోజు సందర్భంగా గురువుల పూజ మహోత్సవం జరుపుకుంటామన్నారు. గురువు శిష్యులకు చెడు మార్గంలో పోకుండా సన్మార్గంలో నడిపే వాడే గురు అన్నారు. రైతు పండించిన పంట సర్వజీవులతోపాటు దేశం ఆధారపడి ఉంది అన్నారు. సకలంలో వర్షాలు పడి రైతులకు అధిక దిగుబడి రావాలని ఆయుషు ఆరాగులతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, ఉప్పరపల్లి నరసింహులు, బొందలకుంట హనుమంతు, బైరంపల్లి భీమేష్, కురువ సాబెన్న, వాకిటి సాబయ్య, కనకప్ప, శివకుమార్, శ్యాము, రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సుజిత్ యాదవ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ చేస్తున్నా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మహబూబ్నగర్ పట్టణంలోని 28వ వార్డు బండ్లగేరి కురిహిని శెట్టి కాలని కుమ్మరి వాడి కి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అడ్వకేట్ పార్వతి సుజిత్ యాదవ్ ఆదివారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో శాంతయ్య యాదవ్, రఘు, శ్రీను, రాకేష్, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు బండి మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

### - ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్ :** ఆదివారం సాయంత్రం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై, సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ..ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని తెలిపారు. అలాగే వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురైయే అవకాశం ఉంటుందని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుంది అని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏకువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. మైనర్ డ్రైవింగ్ చేయరాదని చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను.వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ కానిస్టేబుల్ తెలిపారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరాల గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్స్, సంతోష్, గోవింద్ రెడ్డి, వాహనదారులు తది తరులు పాల్గొన్నారు.

# రైతులు రైతు బీమా కు దరఖాస్తు చేసుకోండి

### - అగ్రికల్చర్ ఆఫీసర్ గణేష్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల రైతులు రైతు భీమా కోసం తేదీ 28-06-2024 నాటికి రిజిస్ట్రేషన్ అయిన వారి జాబిత ధరణి ఫోల్టర్ నుండి వ్యవసాయ శాఖకు అందింది. కావున నర్వ మండల వివిధ గ్రామాలకు సంబంధించిన రైతులు, రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏవో గణేష్ రెడ్డి తెలిపారు. రైతు బీమాకు దరఖాస్తు చేసుకునే వారు వయసు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు ఉండాలి (14-08-1965 నుండి 14-08-2006) సంవత్సరాల మధ్య ఉన్నట్లయితే ఆగస్టు 4వ తేదీ లోగా రైతులు వ్యవసాయ విస్తీరణ అధికారిని రైతు వేదికలో కలిసి రైతు భీమా కి దరఖాస్తు చేసుకోవాలని అగ్రికల్చర్ ఆఫీసర్ తెలిపారు. దరఖాస్తు కు కావలసిన పత్రాలు 1) రైతు బీమా దరఖాస్తు ఫారం, 2) పట్టా పాసుబుక్కు జిరాక్స్, 3) ఆధార్ కార్డు జిరాక్స్,4) నామిని ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు స్వయంగా మీ వ్యవసాయ విస్తీర్ణ అధికారి (%రాజూ%) ని సంప్రదించి రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోగలరనీ కోరారు. ఇంతవరకు చేసుకున్న రైతు బీమా లో తప్పుల సవరణకు మరియు నామిని చనిపోయిన లేదా ఇతర కారణాలవల్ల వివరాలు మార్చడానికి ఈనెల 30వ తారీకు వరకు అవకాశం కలదు, ఇంతవరకు దరఖాస్తు చేసుకున్న రైతులు మరల దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదు అని అగ్రికల్చర్ ఆఫీసర్ గణేష్ రెడ్డి తెలియజేశారు.

## ఆషాఢమాసంలో గోరింటాకు పెట్టుకోమంటారు ఎందుకో తెలుసుకుందాం



**ధరూర్ మేజర్ న్యూస్:** సీతాదేవి లంకలోని అశోకవనంలో తాను ఉన్నంత కాలం ప్రతి రోజు తన కష్టాలను గోరింటాకు చెట్టుతో చెప్పుకునేదట. రావణసంహారం అనంతరం అయోధ్యకు తిరిగి సీతాదేవి వెళ్లేటప్పుడు ఈ గోరింటాకు చెట్టుకు తాను ఏదైనా చేయాలని అనుకున్నదట. ఇందులో భాగంగానే సీతమ్మ గోరింటాకు చెట్టును వరం కోరుకోమంది. దానికి గోరింటాకు చెట్టు మాత్రం తనకు ఎలాంటి వరాలొద్దని చెప్పింది. ప్రస్తుతం నీ మోము ఎలా సంతోషంతో కళకళలాడుతుందో సీతమ్మలాగానే లోకంలోని మహిళలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించిందట. అందుకు గోరింటాకు చెట్టు నిజాయితీకి సీతాదేవి మెచ్చి.. గోరింటాకు చెట్టుకు ఓ వరం ఇచ్చింది.అది ఇకపై స్త్రీ సౌభాగ్యం చిహ్నంగా ఈ గోరింటాకు మానవలోకంలో ప్రసిద్ధి చెందుతుంది. తనవర్ణం వలన చేతులకు, కాళ్లకూ అందాన్నిచ్చే అలంకార వస్తువుగా వాడబడుతుంది. ముఖ్యంగా ఆషాడమాసంలో ఈ గోరింటాకు పెట్టుకోవడం వలన శ్రీ మహాలక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని అదే ఈచెట్టుజన్మకు సార్థకత అని చెప్పిందట. అలాగే అందరూ గోరింటాకుచెట్టు ఆకుల పసరుతో చేతులు కాళ్లూ అందంగా తీర్చుకుంటు ఉంటారు అని వరం ఇచ్చింది. ఆసమయంలో కుంకుమకు సందేహం కలుగుతుంది. నుదుటన కూడా ఈ ఆకు వలన బొట్టు దిద్దుకుంటారేమో?అప్పుడు నా ప్రాధాన్యత తగ్గిపోతుందేమోనని సీతమ్మతో ఆ సందేహం చెప్పగా నుదుటన గోరింటాకు పండదు అంటుంది. కావాలంటే చూడండీ గోరింటాకు నుదుటన పండదు పెద్దోళ్ళు ఏంచెప్పినా దూరదృష్టితోనే చెబుతారండీ. గోరింటాకు చెట్టును ఆషాడమాసంలో ఎవరు ప్రార్థిస్తారో వారి చేతుల్లో గోరింటాకు పెట్టుకుంటారో వారికి సకలసంపదలు, సుఖసంతోషాలు చేకూరుతాయి. వారి జీవితం సంతోషకరంగా ఉంటుందని చెప్తుంది. అందుకే ఆషాడ మాసంలో గోరింటాకును మహాలక్ష్మీదేవిని ధ్యానించి చేతులు పండేంతగా పెట్టుకుంటే మహిళలకు ఎలాంటి కష్టాలుండవని శ్రీ మహాలక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని పురాణాలు చెప్తున్నాయి. “ఆషాడమాసం” లో చేతులకు గోరింట పెట్టుకోవడం ఒక ఆచారంగా మన సమాజంలో స్థిరపడింది. అలంకరణలో భాగమని భావించినా, దీని వెనుక ఎన్నో ప్రత్యేకతలు దాగి ఉన్నాయి. గోరింటాకు మహిళల చేతులకూ, పాదాలకూ అందాన్ని రెట్టింపు చేస్తుంది. ఇదేదో అలంకరణ కోసం తెచ్చిన ఆడంబరం కాదు.గోరింటాకు పెట్టుకోవడం వెనుక ఎన్నో ప్రయోజనాలు దాగి ఉన్నాయి.ఆషాఢ మాసంలో వాతావరణ ప్రభావం వల్ల అనేక సూక్ష్మ క్రిములు వ్యాపిస్తూ ఉంటాయి. వానల రాకతో గాలిలో, నీటిలో వీటి శాతం ఎక్కువగా ఉంటుంది. తేమలో ఉండే సూక్ష్మ క్రిముల ప్రభావం చేతులు ద్వారా, పాదాల ద్వారా చర్మరంధ్రాల గుండా శరీరంలో ప్రవేశించకుండా గోరింటాకు కవచంగా పనిచేస్తుంది. గోరింటాకు ఒత్తిడిని, వేడిని తగ్గిస్తుంది. స్త్రీ అరచేతి మధ్యలో గర్భాశయానికి రక్తం చేరవేసే ప్రధాన నాడులు ఉంటాయి. గోరింటాకు ఆ నాడుల్లో ఏర్పడే అతి ఉష్ణాన్ని లాగేస్తుందని, తద్వారా గర్భాశయ దోషాలు తొలగిపోతాయని చెబుతున్నది ఆయుర్వేదం.

## బిజెపి మండల అధ్యక్షుల గోపాలకృష్ణ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం



ఐజ.మేజర్ న్యూస్ : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలోని ఆదివారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈరోజు దేశంలోనే కాదు ప్రపంచంలోనే కూడా భారతీయ జనతా పార్టీకి మంచి ఆదరణ ఉందని ముచ్చటగా మూడోసారి మన నేత నరేంద్ర మోడీ ప్రధాని అయినారు కాబట్టి దేశంలో కానీ రాష్ట్రంలో కానీ రాబోయే ఎలక్షన్లలో స్థానికంగా సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి స్థానిక ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీ కచ్చితంగా గెలుపొందుతుందని రాబోయే రోజుల్లో కూడా రాష్ట్రంలో బిజెపి మంచి స్థానంలోకి వస్తుందని కేంద్రం నుంచి కూడా గ్రామపంచాయతీలకు నిధులు నేరుగా వస్తున్నాయి అదేవిధంగా ఈ కార్యవర్గ సమావేశంలో ఐజ రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని పెద్ద మండలం ఐజ మండలం ఈ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా ఏర్పాటు చేయాలని వసతి గృహాలు కూడా ఏర్పాటు చేయాలని గ్రామాలలో వర్షాకాలంలో చాలా అధ్వానంగా మారిన సిసి రోడ్లు డ్రైనేజీ సమస్య వెంటనే పరిష్కరించాలని కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందిలేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు బిజెపి ఆధ్వర్యంలో చేపడతామని తెలియజేయడం జరిగింది భవిష్యత్తులో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ధీటుగా బిజెపి వస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఆంజనేయులు పట్టణ ప్రధాన కార్యదర్శులు ప్రదీప్ స్వామి భగత్ రెడ్డి ఉపాధ్యక్షులు లక్ష్మణ గౌడ్ రఘు వెంకటాపురం మహేష్ పులికల్ రాజశేఖర్ సింధనూర్ నరసింహులు గోపాల్ బైనపల్లి మల్లేష్ నరసప్ప బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని హనుమాన్లగడ్డ కాలనీకి చెందిన ఎర్ర నాగుల రాజు (46) అనారోగ్యంతో మరణించడంతో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆపద్బాంధవుడులా ఆదుకుంటాం అన్న ఆశయంతో 5000 రూపాయలు పంపించగా ఆ రూపాయలను కాంగ్రెస్ నాయకులు అందజేశారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన ఎర్ర నాగుల రాజు అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి మానవత దృక్పథంతో రూపాయలను పంపించగా కాంగ్రెస్ నాయకులు భార్య రాధకు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న ఉప అధ్యక్షుడు మంగ దొడ్డి నాగ శేషుయాదవ్ యూత్ అధ్యక్షుడు ఎండి బాల పీరు నాయకులు చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య వెంకటయ్య శాంతయ్య శంకర్ శివ కృష్ణయ్య కిషోర్ బాలయ్య శివాలు వెంకటేష్ శ్రీశైలం భాస్కర్ రాములు శివుడు కురుమయ్య తదితరులున్నారు. బాధిత కుటుంబానికి కర్రల స్వప్న భాస్కర్ ఎర్ర నాగుల రాజు మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలను ఆర్థిక సహాయం కింద అందజేశారు

## జిల్లా ఎస్పీ గిరిధర్‌ను సన్మానించిన బీజేపీ నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రావుల గిరిధర్ ను ఆదివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ... జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు సామరస్య పూర్వక వాతావరణానికి భారతీయ జనతా పార్టీ జిల్లా పోలీసు శాఖకు అన్ని వేళలా సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోక్‌నాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి ,అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, జిల్లా కోశాధికారి భాసెట్టి శీను ,జిల్లా అధికార ప్రతినిధి ,మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా కార్యదర్శి బోయల రామ్మోహన్, వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్ కు ఘన సన్మానం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బి.శ్రీనివాస్ గౌడ్ ను ఆదివారం వారి స్వగృహంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జి.టీ.శ్యామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల ముకుందం, వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు గద్వాల ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు బి.రమేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి ని సన్మానించి భాజపా నాయకులు



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు పట్టభద్రుల ఎమ్మెల్సీ అయినటువంటి ఏవిఎన్ రెడ్డి ఆదివారం నారాయణపేటకు వచ్చిన సందర్భంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు నాగురావు నామాజి, జిల్లా ఇంఛార్జి రతంగపాండు రెడ్డి, జిల్లా అధ్యక్షులు పడకుల శ్రీనివాస్, నందు నామజి, రాఘు రామయ్య గౌడ్, వెంకట్రాములు, రాఘువీర్ యాదవ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలకు విరుద్ధంగా నడుపుతున్న కొన్ని ప్రైవేట్ పాఠశాలలు






**ఐజ.మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో ఆదివారం గురు పౌర్ణమి ఆదివారం, ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్ మరియు ప్రభుత్వ కార్యాలయాలు సెలవుగా ప్రకటించిన రోజు,అయితే ఆదివారం ఐజ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్ధంగా కొన్ని ప్రైవేటు పాఠశాలలు లయోలా హై స్కూల్, అక్షర హై స్కూల్ యధావిధిగా ఈ ఆదివారం కూడా పాఠశాలలను నడుపుతున్న విషయాన్ని ఏబీవీపీ విద్యార్థి పరిషత్ కార్యకర్తల దృష్టికి వెళ్లడంతో ఆ పాఠశాలలకు వెళ్లి బంద్ చేయడం జరిగింది, ఏబీవీపీ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు మాట్లాడుతూ ఆదివారం ప్రభుత్వం సెలవుగా ప్రకటించిన కొన్ని ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఐజ మండల ఎం.ఈ.ఓ, జిల్లా డీఈవో, కలెక్టర్ ఎందుకు నిర్లక్ష్య వైఖరి పాటిస్తున్నారో తెలియాలి అని అన్నారు, ఇప్పటికైనా ఉన్నత అధికారులు చట్టాలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలను సీజ్ చేసి వాటిపై కఠిన చర్యలు తీసుకోగలరని కోరడమైనది, ఇట్టి కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు చందు, నరేష్, శ్రీధర్ రెడ్డి ,నరేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని

### - భరోసానిచ్చిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించి , అండగా ఉంటానని వారికి భరోసానిచ్చారు. పాముకాటుకు గురై వనపర్తి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఖిల్లా గణపురం మండలం సోలిపురం గ్రామానికి చెందిన జగత్ రెడ్డిని వనపర్తి జిల్లా ఆసుపత్రిలో ఎమ్మెల్యే పరామర్శించి పాముకాటుకు గురైన కారణాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. అనంతరం కరెంట్ షాక్ కు గురై మృతి చెందిన పెద్దగూడెం గ్రామ ఉండెకోటి మన్యం కుటుంబ సభ్యులను వనపర్తి జిల్లా ఆసుపత్రి మార్చ్యురి వద్ద పరామర్శించి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలు ఆదుకునేందుకు తగిన సహాయం చేస్తానని, ఎమ్మెల్యే తక్షణ సహాయంగా వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం పట్టణంలోని 11వ వార్డుకు చెందిన యువకుడు సురేష్ గుండెపోటుతో మృతి చెందాడని స్థానిక కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అధైర్య పడకూడదని ఆయన కుటుంబానికి భరోసా కల్పించారు. పెద్దమందడి మండలం చీకరుచెట్టు తండా మాజీ సర్పంచ్ సక్రు నాయక్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదివారం గ్రామానికి వెళ్లి సక్రు నాయక్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను, పరామర్శించి మనోధైర్యమిచ్చారు. అనంతరం ఖిల్లా గణపురం సోలిపురం గ్రామ పురోహితులు వెంకటేశ్వర్లు మృతి చెందారని సోలిపురం గ్రామ నాయకులు రవీందర్ రెడ్డి ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ,వెంకటేశ్వర్లు మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట పట్టణ, ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు సహృదయంతో మెలగాలి

### - దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు సహృదయంతో వారికి చేయూతనివ్వాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పెబ్బేరు మున్సిపాలిటీలోని 8వ వార్డుకు చెందిన బాలయ్య అనే దివ్యాంగుడికి డీఆర్డీఎస్ సంస్థ నుంచి మంజూరైన ట్రై సైకిల్‌ను ఎమ్మెల్యే అందజేశారు. ఇందుకు కృషి చేసిన పెబ్బేరు పట్టణ మైనార్టీ అధ్యక్షులు జహంగీర్, బాలు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు రాజశేఖర్ , మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్, మైనార్టీ నాయకులు షకీల్, జిల్లా బీసీసెల్ నాయకులు రాములు యాదవ్, కౌన్సిలర్ అశ్విని సత్యనారాయణ, మండల నాయకులు యుగంధర్ రెడ్డి, సునీల్ కుమార్, వినయ్, రాములు, వీరస్వామి నాయుడు , యువజన సంఘం నాయకులు శివ, మండల ఎస్సీసెల్ నాయకులు ద్యారపోగు వెంకటేష్, మాలపల్లి రామన్ గౌడ్, చంద్రయ్య, మోతె రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాయినాథుని కృప నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి

### - పెబ్బేరులో సాయినాథుని సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సాయినాథుని కృప నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిపై సంపూర్ణంగా కలిగి ఉండాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం పెబ్బేరు మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సాయి భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. పెబ్బేరు మండల కేంద్రంలోని నిర్మలాచల రాజయోగ ఆశ్రయంను సందర్శించిన ఎమ్మెల్యే అక్కడ కాశీవిశ్వేశ్వర బాలబ్రహ్మేంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆశ్రమంలోని పలు సమస్యలను పెబ్బేరు మండల నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా రూ.5 లక్షల పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ సత్యనారాయణ, నాయకులు రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, రాములు యాదవ్, చీర్ల శేఖర్, తిరుపతిరెడ్డి, శెట్టి తదితరులు ఉన్నారు.

# చిన్నారులకు , గర్భిణీ, బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

### - ఎంసీహెచ్ వైద్యులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

### - ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** చిన్నారులు, గర్భిణీ, బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంసీహెచ్ వైద్యులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. ఆదివారం గోపాల్‌పేట రోడ్డులోని ఎంసీహెచ్ ఆసుపత్రిని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ... అత్యవసర పరిస్థితుల్లో వైద్యపరమైన ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేసే పద్ధతికి స్వస్తి చెప్పి ఇక్కడే మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఖర్గే జన్మదిన వేడుకలు
## పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి బర్త్ డే కేక్ చేశారు. ఆనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ, మల్లికార్జున్ ఖర్గే ప్రజలకు సేవలు చేస్తూ దేశంలోనే అతిపెద్ద పార్టీ అయిన కాంగ్రెస్ కు జాతీయ అధ్యక్షుడిగా ఉన్నారని, ఆయన జీవితం మాకందరికీ ఆదర్శమని అన్నారు. అలాంటి గొప్ప నాయకుడు మల్లికార్జున్ నాయత్వంలో పనిచేస్తున్నందుకు గర్వపడుతున్నట్లు తెలిపారు. అయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బెక్కరి అనిత, సాయిబాబా, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్అలీ, వయాజ్, అవేజ్, రాములుయాదవ్, నాగరాజు, గులాం జహీర్, పీర్ సాదిక్, అలీమ్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## 1994-94పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని ఇప్పటూర్ 1994-95వ పదవ తరగతి బ్యాచ్ తృతీయ దశాబ్ది సంగమం ఆ పాఠశాలతో తమకు గల అనుభవాలను పంచుకుని పరవశించిపోయిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు ఇప్పటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల1994-95వ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈరోజు ఘనంగా నిర్వహించారు.పదో తరగతి పూర్తి చేసుకుని 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కలిసి ఈసమ్మేళనాన్ని దిగ్విజయంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా వారు పాఠశాలతో ఉన్న తమ అనుబంధాన్ని నెమరు వేసుకుని,అనుభవాలను పంచుకొని ఆనంద డోలికల్లో తేలియాడారు.ఆనాటి చిలిపి చేష్టలను గుర్తు చేసుకుని మధురానుభూతులకు లోనయ్యారు. అలాగే ఆట,పాటలతో సందడి చేశారు.కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా నవరసభరితంగా కొనసాగింది.ఉదయం మిత్రబృందం కలిసినప్పటినుండి మళ్లీ సాయంత్రం విడిపోయే వరకు సరదా సరదాగా గడిపారు.మిత్రులందరూ సినిమాటిక్ గా కార్యక్రమాన్ని నిర్వహించి దిగ్విజయం చేశారు.ఆ పాత మధురాలను ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో ఇప్ప నారాయణ,రామకృష్ణ, అబ్దుల్లా,ముంత యాదయ్య,బస్వరాజు,శ్రీధర్ రెడ్డి, బైరు యాదయ్య, మోహన్ రెడ్డి, పుష్ప, మాధవి, ఇందిర, వనజ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కాలనీవాసుల రోడ్డు కష్టాలు తీరేది ఎప్పుడో
## మూడు నెలల కింద నుంచి మరమ్మత్తులకై అభ్యర్థించిన
## కనికరించని మున్సిపల్ అధికారులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ కేంద్రంలోని 9వ వార్డు లోపల ఎల్లమ్మ కుంట చర్చి వెనకాల ఉన్న కాలనీ వాసుల రోడ్డు కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవు. గత ఏప్రిల్ 8న మున్సిపల్ అధికారులకి కాలనీవాసులు కొందరు రోడ్డు మరమ్మత్తులకై వినతిపత్రం ఇస్తూ మొరపెట్టుకున్న అ కాలనీ వైపు చూసిన అధికారి లేడు అని ఆదివారం కాలనీవాసులు తెలిపారు. పేరుకే వార్డు ఆఫీసర్ ఉన్నా కానీ కనీసం కాలనీ వైపు చూడలేదని, చర్చి వెనకాల కాలనీ అని చెబితే అదెక్కడ అనే దౌర్భాగ్యం దాపురించిందని, కాలనీ వాసులకు నిత్యం పోరాటమే గతంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటులోనూ ఇదేతంగం.... మిషన్ భగీరథ కుళాయిలు ఏర్పాటు చేసే విషయంలోనూ ఇదే తతంగం అని ఆవేదన చెందుతున్నారు. వార్డు కౌన్సిలర్ కి సమస్యను తెలిపిన వారి మాట కూడా అధికారులు పెడచెవిన పెడుతున్నారని వార్డు కౌన్సిలర్ తెలిపారు. పందులతో బురదతో కాలనీ అస్తవ్యస్తంగా ఉందని దోమల బెడద అధికంగా ఉందని దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి తమకు నడిచేటందుకు రోడ్డుపై పిచ్చి మొక్కలు తొలగించి మొరంతో నైనా తాత్కాలికంగా రోడ్డును మరమ్మత్తులు చేయాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

## వైభవోపేతంగా ఆదిదంపతుల కళ్యాణం



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వర దత్తదేవస్థానంలో ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా ఆదిదంపతులైన శివపార్వతుల కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి, కళ్యాణం తిలకించారు. అనంతరం ఆలయ కమిటి భక్తులకు అన్నదానం చేశారు.

## నవోదయ యూత్ నూతన కమిటీ ఎన్నిక
## అధ్యక్షులుగా కడాల రామకృష్ణ,
## ప్రధాన కార్యదర్శిగా సున్నపు శ్రీహరి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రంలో ఆదివారం నవోదయ యూత్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కడాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సున్నపు శ్రీహరిని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టరు అల్లే తిరుపతయ్య, సింగింగ్ విండో డైరెక్టర్ తక్కెన్నపల్లి రాజు, మాజీ ఉపసర్పంచ్ అల్లే శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు శ్రీకృష్ణ, డోలు జంగయ్య,కడాల అంజయ్య,అల్లే మధుకుమార్,పాలుకొండ కుమార్,మొటే కార్తీక్,అల్లే వినోద్, పాలుకొండ శివ,అల్లే సురేష్,పాలుకొండ నరేష్,కడల రవి, కొంగళ్ళ శ్రీను, పాలకొండ శ్రీశైలం,అనిల్,చక్రపాణి, విజయ్,కృపేందర్,శ్రీకృష్ణ, కడాల రాజు,మహేష్,కొంగళ్ళ మల్లేష్ నవోదయ యూత్ సభ్యులు కుల పెద్దలు పాల్గొన్నారు.

## రైతు భీమకు దరఖాస్తుల ఆహ్వానం
## మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు 2024 జూన్ 28 వరకు నూతనంగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతు భీమకు దరఖాస్తుల చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త పాసు బుక్కులు, తహసిల్దార్ డిజిటల్ సంతకం అయినా రైతులు 14 ఆగస్టు 1965 నుంచి 14 ఆగస్టు 2006 మధ్యలో కాలంలో పుట్టిన రైతులు రైతు భీమాకు అర్హులు అన్నారు. గతంలో రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల పేర్లు ఏమైనా తప్పులు ఉన్నా. సరి చేసుకోవచ్చని ఈనెల 30 వరకు చేర్పులు,మార్పులకు చివరి అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా 18 నుంచి 59 వయస్సు ఉన్న రైతులు భీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు పట్టపాసుబుక్ ,ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జీరాక్స్ కాఫీలతో పాటు భీమా దరఖాస్తు ఫాంతో రైతులు ఆయా గ్రామాల్లో ఉన్న ఏఈఓ లకు సమర్పించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆగస్టు 5 వరకు చివరి గడువు కావున రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని 2007-2008. ఎస్ ఎస్సి బ్యాచ్ గేట్ టూ గెదర్ నిర్వహీచడం జరిగింది .ఈ సందర్భంగా 16 సం,తర్వాత మిత్రులను కలవడం చాలా సంతోషంగా ఉంది. పూర్వ విద్యార్థులు ఈ యొక్క సమ్మేళనం వేడుకలు జరుపుకున్నారు. సందర్భంగా ఒకరికొక మిత్రులు కలుసుకొని వారి తీపి గుర్తులను చదువుకున్నటువంటి అనుభవాలను గుర్తు చేసుకున్నారు.

## పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన
## సామూహిక దేవయజ్ఞం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో నందు ఆదివారం రోజు గురు పౌర్ణమి సందర్భంగా పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో సామూహిక దేవయజ్ఞం ఘనంగా నిర్వహించడం జరిగింది. అమృత భోజనం తోపాటు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పతంజలిగా సభ్యులు యోగ గురు సురేష్, బల్వీర్, రాజు లాహెూటి, యశ్వంత్, గోపాల్, కౌన్సిలర్ శిరీష, సుదర్శన్, రఘు, వెంకటేశ్వర్లు. బాలప్ప పాల్గొన్నారు.

## గురుపూజోత్సవం సందర్భం గా గురువులను ఘనంగా
## సన్మానించిన విద్యార్థిని.



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** బద్దేపల్లి జ్యోతి వెంకటేష్ కుమార్తె అయిన బద్దేపల్లి అక్షర శ్రీ సాయి స్కూల్ లో నర్సరీ నుండి టెన్త్ వరకు చదివి గత సంవత్సరం 10/10 జీపీఏ సాధించింది.విద్యాబుద్దులు నేర్పి తనను ఉన్నతంగా తీర్చి దిద్దిన గురువులను గురుపూర్ణిమ నాడు ఉపాధ్యాయ ఉపాధ్యాయిని అందరినీ శాలువాలతో ఘనంగా సన్మానించింది.అందరికీ భోజంతాంబులాలతో తన గురుభక్తిని చాటుకుంది.విద్యార్థినిని ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయిని బృందం తను అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ఆశీర్వదించారు.

## గురుపౌర్ణమి సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులకు సత్కారం



మక్తల్ మేజర్ న్యూస్ : ఆదివారం గురుపౌర్ణమి పురస్కరించుకొని మఖ్తల్ పట్టణంలోని మల్లికార్జునస్వామి ఆలయంలో పూజారి గురు స్వామి తిప్పయ్య దంపతులు లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా చేపట్టిన సేవా కార్యక్రమాలు గుర్తించి లయన్స్ క్లబ్ సభ్యులను శాలువాతో సత్కరించి,ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ మఖ్తల్ అధ్యక్షుడు డీవీ చారి, జిల్లా సభ్యులు అంబాదాస్ రావు, సీనియర్ సభ్యులు బి.కొండయ్య, కర్ని స్వామి, జైపాల్ రెడ్డి, సత్యనారాయణ, కట్టా వెంకటేష్, సత్యాంజనేయులు, ఎమ్మార్ రాంచంద్రప్ప, మామిళ్ల పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ కు ఘనంగా వీడ్కోలు




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ టి.దేవరాజ్ కు డిపో ఉద్యోగస్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ టి దేవరాజు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ డిపోలో ఉద్యోగస్తులు టీం వర్క్ గా పనిచేసి, రీజియన్ లో పది డిపోలు ఉంటే నాగర్ కర్నూల్ డిపో మూడవ స్థానంలో కి తీసుకురావడం సంతోషకరమని ఆయన తెలిపినారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పనిచేసి డిపోను ఇంకా ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. నాకు ఇంత పెద్ద ఎత్తున వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసిన ఉద్యోగస్తులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధముగా నూతన డిపో మేనేజర్ మాట్లాడుతూ మనము అంతా ఒక టీం వర్క్ గా పనిచేసి నాగర్ కర్నూల్ డిపోను మొదటి స్థానంలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ బాల సరస్వతి,డిపో మెకానికల్ ఫోర్ మెన్ భాస్కర్, సెక్యూరిటీ హెడ్గార్డ్ రామకృష్ణ, టి ఐ త్రి లు వి సి ఎస్ రెడ్డి, బాల్ రెడ్డి, ఎడిసిలు ఏజే ప్రకాష్, కార్యక్రమంలో ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

# గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** గురు పూర్ణిమ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పిహెచ్ఎస్ కుమ్మెర 2013బ్యాచ్ విద్యార్థులు ఘనంగా గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ కుమ్మెర పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో గురువుకు విద్యార్థికి మధ్య అక్షర సంబంధం ఉంటుందని గురువు సమాజానికి దిక్సూచి లాంటివాడని ఏ సమాజంలో గురువు గౌరవించబడతాడో అటువంటి సమాజము ఉన్నతమైన విలువలతోటి ముందుకు కొనసాగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మా కాళ్ళ పైన మేము నిలబడి ఈ స్థాయిలో జీవించడానికి గురువులు నేర్పిన విద్యాబుద్ధులే మాకు తోడ్పాటు అందిస్తున్నాయని విద్యార్థులు గురువుల యొక్క సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపల్లి నిరంజన్ గాలయ్య గౌడ్ పరమేశ్వర్,అనిత ఉమా, స్వాతి, అశ్విని, చెన్నమ్మ, శివకుమార్ ఆనందు చంద్రయ్య లక్ష్మణ్,తదితరులు పాలుగోన్నారు.

# అనాథలకు అండగా 'అమ్మనాన్న' ఫౌండేషన్

- వృద్దులు, దివ్యాంగులు, చిన్నారులకు భరోసా
- సాయపడాలనే సంకల్పంతో ముందుకు


ప్రవీణ్‌కుమార్, అమ్మనాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 21): రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌పై ఎంతో మంది అనాథలు, వృద్దులు, పిల్లలు, దివ్యాంగులు నిలువనీడలేక ఆకలి దప్పులతో అలమటిస్తుంటారు. అలా ఆ రోడ్డులో దీనావస్థలో ఉన్న వారిని అక్కున చేర్చుకోవడానికి అమ్మనాన్న ఫౌండేషన్ ఆవిర్భవించింది. కొడంగల్ మండలంలోని అంగడిరైచూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్ ఓ గొప్ప సంకల్పంతో సమాజానికి తన వంతుగా సేవా చేయాలని స్వచ్ఛంద సంస్థను స్థాపించాడు. అన్నార్తులకు అండగా, అభాగ్యులకు ఆసరా కల్పిస్తూ..మేమున్నామంటూ ఆదుకుంటుంది అమ్మనాన్న పౌండేషన్. ప్రవీణ్‌కుమార్ మధ్య తరగతి కుటుంబానికి చెందిన వాడు. తన తల్లిదండ్రులకు వచ్చిన కష్టం ఎవరికి రాకూడదని పదో తరగతి చదువుతున్న సమయంలో 2022లో 'అమ్మనాన్న' ఫౌండేషన్‌ను స్థాపించాడు. ప్రస్తుతం డిగ్రీ విద్యాభ్యాసం చేస్తున్న ప్రవీణ్‌కుమార్ రోడ్లపై మతిస్థిమితం కోల్పోయి సరైన ఆహారం లేకుండా ఉన్నవారిని చూసి చలించి వారి కోసం ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నాడు. అప్పుడే వచ్చింది అమ్మనాన్న ఫౌండేషన్ ఆలోచన, దాన్ని ఆచరణలోకి తీసుకొచ్చి రోడ్లపై ఉన్న అభాగ్యులకు సేవా కార్యక్రమాలు ప్రారంభించాడు. పౌండేషన్లో నరేశ్‌రాజ్, వెంకట్రాములు, చంద్రప్ప, అనిల్, నరేశ్, ప్రసాద్ సభ్యులుగా ఉంటూ సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో పలువురి ప్రశంసలు పొందుతున్నారు.


పాత కొడంగల్‌లో దివ్యాంగులకు కిరాణ సామాగ్రి, ఆర్థిక సహాయం అందిస్తున్న ప్రవీణ్‌కుమార్

**సేవా కార్యక్రమాలు**

అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ గ్రామంలో కంటి చూపు లేని, నడవలేని స్థితిలో ఉన్న ఇద్దరు యువకులకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. టేకుల్‌కోడ్ గ్రామంలో తల్లిదండ్రులు చనిపోయిన ముగ్గురు పిల్లలకు పండగల సమయంలో ఆర్థిక సహాయం, కిరాణ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుంది. అదే గ్రామంలో అనాథ పిల్లలు ఇద్దరికి ప్రతీ నెల కిరాణా సరుకులు అందిస్తున్నారు. అదే గ్రామంలో అనాథలైన ఇద్దరు విద్యార్థులకు ఉచితంగా ప్రైవేట్ పాఠశాలలో విద్యాభ్యాసం. కొడంగల్‌లో రోడ్ల వెంబడి ఉన్న వ్యక్తులకు దుప్పట్లు, ఆహారం పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా కొడంగల్ మండలంలోని అంగడిరైచూర్ గ్రామంలో పుట్టుకతోనే చర్మవ్యాధితో బాధపడుతున్న ఇద్దరు చిన్నారులకు ప్రతీ నెల పౌష్టికాహారం కిట్లు, మందులు పంపిణీ చేయడం జరుగుతుంది. రోడ్లపై కనిపించే దివ్యాంగులకు, మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తులకు కటింగ్ చేయడం, స్నానం చేయించడంతో పాటు ఆహారం అందిస్తున్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు నోటు బుక్‌లు, ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది.


టేకుల్‌కోడ్‌కు చెందిన ఇద్దరు చిన్నారులను పాఠశాలలో ఉచిత విద్యను అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు డివి.నరేశ్‌రాజ

**పేదలకు సేవలు అందించడంలో తృప్తి**

పేదలు, అనాథలు, వృద్దులు, విద్యార్థులకు ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవలు అందించడం ఎంతో తృప్తిగా ఉంది. కొడంగల్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సేవలు విస్తరించాం. ధాతలు, ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందితే భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం. అమ్మనాన్న ఫౌండేషన్‌లో సభ్యులుగా ఉన్న డివి.నరేశ్‌రాజ్, వెంకట్రాములు, చంద్రప్ప, అనిల్, నరేశ్, ప్రసాద్‌లు సేవా కార్యక్రమాలు కొనసాగించేందుకు ప్రోత్సాహం అందిస్తున్నారు. ప్రస్తుతం నేను పార్ట్ టైం ఉద్యోగం చేస్తూ డిగ్రీ చదువుతున్నాను.


కొడంగల్‌లో అనాథ చిన్నారులకు కిరాణ సామాగ్రి, ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ సభ్యులు

## గురుపౌర్ణమి మహోత్సవంతో సాయినాథుని టెంపుల్‌కు పోటెత్తిన భక్తులు

- అన్నదానం చేసిన శంకర్ యాదవ్


అన్నదానం చేస్తున్న శంకర్ యాదవ్.

తాండూరు మేజర్ న్యూస్ (జూలై 21): గురుపౌర్ణమి మహోత్సవం సందర్భంగా ఆదివారం నాడు ఎక్కడ చూసినా శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడిపోయాయి. ఆషాఢ మాస శుక్లపక్ష పౌర్ణమి కావడంతో సాయినాథుని దగ్గరకు భక్తులు పోటెత్తారు. తాండూరు పట్టణ సమీపం లోని కోకట్ రోడ్ మార్గంలో గల శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయం కుడా భక్తులతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు బాబా మందిరం భక్తులతో కిటకిటలాడింది. శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయం ఇక్కడ ప్రశాంత వాతావరణంలో వెలసి ఉండడంతో తాండూరు టౌన్ కు చెందిన వారితో పాటు ఈ ప్రాంతంలోనీ వివిధ ప్రాంతాల ప్రజలు అధికంగా వస్తుంటారు. ఈ గురుపౌర్ణమి మహోత్సవం సందర్భంగా తాండూరుకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, శ్రీ సాయి పుత్ర హోమ్స్ అండ్ డెవలపర్స్ అధినేత శంకర్ యాదవ్ తన మిత్ర బృందం తో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అంతకు ముందు తన సతీమణి ఐన చంద్రకళ, కుమారుడు అభినవ్ సాయి, కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంకర్ యాదవ్ ప్రతి ఏటా మాదిరిగానే ఈ సారి కూడా అన్నదాన కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, కౌన్సిలర్స్ నీరజ బాల్ రెడ్డి, రత్నమాల, శోబ రాణి, ప్రభాకర్ గౌడ్, లలిత, మార్కెట్ కమిటి చైర్మన్ బాల్ రెడ్డితో పాటు నేతలు రాజ్ కుమార్, మల్లప్ప, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో ఘనంగా మైసమ్మ బోనాలు

- అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న భక్తులు


బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు.

పరిగి మేజర్ న్యూస్ (జూలై 21): బోనాల పండుగ పురస్కరించుకుని పరిగి పట్టణంలో ఆదివారం మైసమ్మ బోనాలు పట్టణ ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని మైసమ్మ ఆలయంలో మున్సిపల్ ఛైర్మెన్ ముకుంద అశోక్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.


బోనాలతో మహిళలు

## పాఠశాల విద్యార్థులకు రోబోటిక్స్, అప్లికేషన్స్‌పై అవగాహన



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై, 21): పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ ప్రభుత్వ పాఠశాలలో వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్-02, మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లోని ఐఈఈఈ ఆర్ఏఎస్ ఎన్టిక్లబ్ సంయుక్తంగా రోబోటిక్స్ ఫండమెంటల్స్ ఇనిషియేటివ్ ఫర్ స్కూల్ చిల్డ్రన్ అనే ఔట్‌రిచ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోబోటిక్స్ వాటి అప్లికేషన్‌లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.ఎస్.జషుకుమార్, ఎల్.శ్రీనివాస్‌నాయక్, కె.శ్రీనివాసులు, పి.చిన్న శ్రీనివాసరావు, మెకానికల్ విభాగ హెచ్‌ఓడి డా.కె.శ్రీనివాస చలపతి, డీన్.డా.వి.విజయ్‌కుమార్, 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జులై, 21): యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని టిజి ఎన్ఏబి ఎస్పీ సీతారాం అన్నారు. మండలంలోని అనురాగ్ యూనివర్సిటీలో రాచకొండ సీపీ ఉత్తర్వుల మేరకు యూనివర్సిటీలోని విద్యార్థులకు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వినియోగం ఒక సోషల్ స్టేటస్‌గా, ఫ్యాషన్‌గా భావిస్తూ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, వాటి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్‌బారిన పడి తమ బంగారు భవిష్యత్‌ను అంధకారం చేసుకోవద్దని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి చైతన్య, డీఎస్పీ సుబ్బిరామిరెడ్డి, ఏసీపీలు రమేష్, మధుమోహన్, సిఐ రాజు, ఇన్స్‌పెక్టర్ రాంప్రసాద్, ఏయూ సీఈఓ ఎస్.నీలిమ, డీన్ విజయ్‌కుమార్, వి.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్, 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- చదివిన బడిలో 30 సంవత్సరాల తర్వాత కలయిక


పూర్వ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఆనాటి విద్యార్థులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 21)కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1993-94 ఎస్ఎస్‌సి బ్యాచ్‌విద్యార్థులు పుట్టపహాడ్ శ్రీ గురుకృప ఫంక్షన్ హాల్లో ఆదివారం ఒక్కటై కలుసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఆత్మీయసమ్మేళనానికి హాజరయ్యారు. దాదాపు 30సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో స్నేహితుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అలనాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ గడిపారు. పోటా పోటీగా ఫొటోలు, సెల్ఫీలు తీసుకుని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. అనంతరం తమపూర్వపు ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, కేశవులు, బాల్ రాజ్, ప్రభాకర్ రెడ్డి, అనంత రెడ్డి లను పూలమాల శాల్వలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రమేష్ ఆచార్యులు, మహేష్, వెంకట్రాములు, అశోక్ చారి, హైమవతి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## అయ్యో కొండయ్య నీకు వచ్చిన కష్టం మరెవరికీ రావద్దు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని తీగలపల్లి గ్రామానికి చెందిన తోకల కొండయ్యకు ఎవరూలేరు భార్య అనారోగ్యంతో మృతి చెందింది. సంతానం లేరు తాను కట్టుకున్న ఇళ్లు కూడా సరిగ్గా లేక దిక్కుతోచని పరిస్థితుల్లో బిక్కుబిక్కు మంటూ రోజులు గడుపుతున్నారు. గత మూడు రోజులుగా వస్తున్న వర్షానికి గోడ ఎక్కడ కూలుతుందోనని, ముందు ఒకవైపు గోడ కూలి ఆ ఇంటి పరిస్థితిని కొండయ్యను చూస్తే మనసు చలించి పోతుంది.తాను రోజువారీ కూలీ డబ్బులు నిత్యావసర సరుకుల కోసం రోజు వారీ ఖర్చు మాత్రమే సరిపోతాయి అని ఇళ్లుమరమ్మతులకు సరిపడా డబ్బులు కూడా తనతో ఇప్పుడు లేవని ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆదుకునే వారేవరైన ఉంటే వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నతోకల కొండయ్యను దాతలేవరైనా ఆదుకోవాలని అతను ఎదురుచూస్తున్నాడు.

## సూర్య దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన అధికారులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యన్మంగండ్ల నుంచి మల్లారెడ్డిపల్లి గ్రామానికి వెళ్ళే రోడ్డు పూర్తిగా గుంతలు పడి కల్వర్టు ధ్వంసం అయిన రోడ్డును మరమ్మతులు చేసేందుకు కృషి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు వాహనదారులు సూర్య దినపత్రిక కు సమాచారం అందించిన సందర్భంగా వచ్చిన వార్తకు అధికారులు స్పందించి వెంటనే రోడ్డు కల్వర్టు మరమ్మతులు చేసేందుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా తహశీల్దార్ నాన్య నాయక్ ఆదేశాల మేరకు యంపీడీఓ శ్రీనివాస్ ఎంపీఓ భద్రు నాయక్ ఇప్పటూర్ యన్మంగండ్ల గ్రామపంచాయతీ కార్యదర్శుల సమక్షంలో అక్కడ వెళ్లి పరిశీలించారు.రోడ్డు కల్వర్టు మరమ్మతులకు జేసీబీ సహాయంతో పనులు త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఏఈ ఎంఏ అలీం క్షేత్ర స్థాయికి చేరుకుని గ్రామ పంచాయతీ వర్కర్ల సహాయంతో పనులు కొనసాగింపు చర్యలు చేపట్టారు.

## పుట్టల మహేష్ యాదవ్ ఉదారత్వం

### బాలానగర్ హనుమాన్ దేవాలయానికి భజన ఇన్స్ట్రుమెంట్స్



**బాలానగర్ మేజర్ న్యూస్ :** అమ్మపల్లి గ్రామానికి చెందిన పుట్టల జంగయ్య యాదవ్ కుమారుడు మహేష్ యాదవ్ ఉదారత్వంతో బాలానగర్ ఆంజనేయ స్వామి దేవాలయానికి భజన ఇన్స్ట్రుమెంట్స్‌ను అందజేసినట్లు తెలిపారు. ఆదివారం ఈ మేరకు గురుపౌర్ణమి రోజును పురస్కరించుకొని 50 వేల రూపాయలతో ఆంప్లీ ప్లేయర్, నాలుగు మైక్ సెట్ లు, రెండు పుంగలు తదితర భజన ఇన్స్ట్రుమెంట్స్ గురు పౌర్ణమి శుభ సందర్భంగా బాలానగర్ భజన కమిటీ సభ్యులకు హనుమాన్ దేవాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు దాతలను శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భజన కమిటీ సభ్యులు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ చేసిన మాజీ ఎంపీసీ లక్ష్మయ్య



**బాలానగర్ మేజర్ న్యూస్ :** బాలానగర్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం బాలానగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. బాలానగర్ మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మిత్రులు అభిమానులు కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి శాలువాలు, పూలమాలలతో సత్కరించి లక్ష్మయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాలానగర్ గవర్నమెంట్ హాస్పిటల్‌లో రోగులకి, గర్భిణీలకి పండ్లని పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా చందర్ నాయక్ ఎన్నిక

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** లంబాడ హక్కుల పోరాట సమితి (నంగారా భేరి) 27సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైద్రాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన ఆవిర్భావ సభలో నూతన రాష్ట్ర కమిటి ఎన్నిక సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గా చందర్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శి గా సీనియర్ ఉద్యమ నాయకులు విస్లావత్ చందర్ నాయక్ ను ఎన్నిక చేసి నియామక పత్రం అందించినట్లు లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు తెజావత్ బెల్లయ్య నాయక్ తెలిపారు.గతంలో చందర్ నాయక్ నవాబుపేట మండల అధ్యక్షులుగా,15సంవత్సరాల పాటు మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసినారు.తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఎన్నో ధర్నాలు, రాస్తా రోకోలు,పాదయాత్రలు, నిరహార దీక్షలు చేసి గిరిజన తండాలకు పంచాయతీలు సాధించే వరకు ఉద్యమంలో కీలక పాత్ర పోషించినారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 2001 సంవత్సరంలో దళిత బహుజన ఉద్యమ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించిన భారత రాజ్యంగ నిర్మాత,ఈ యుగపు సూర్యుడు,బాబాసాహెబ్ అంబేద్కర్ జాతర నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.తండాలకు రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, అన్ని తండాలకు బిటి రోడ్లు,జిపి,పాఠశాల, అంగన్వాడి భవనాలు నిర్మాణం చేయాలని,రోడ్డు సౌకర్యం ఉన్న తండాలకు బస్సు సౌకర్యం కల్పించాలని తమ సంఘం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరనున్నట్లు విస్లావత్ చందర్ నాయక్ తెలిపారు.నంగారా భేరి రాష్ట్ర కమిటిలో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక చేసి లంబాడ జాతి అభివృధి కోసం పని చేయడానికి అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులు తేజవత్ బెల్లయ్య నాయక్,రాష్ట్ర అధ్యక్షులు ముడావత్ రాంబల్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.త్వరలోనే అన్ని జిల్లాల,మండలాల పాత కమిటీలు రద్దు చేసి నూతన కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ తెలిపారు.

## మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సహాయం చేసిన అభిమన్యు రెడ్డి

### - కృతజ్ఞతలు తెలిపిన నేరళ్లపల్లి గ్రామస్తులు



**బాలానగర్ మేజర్ న్యూస్ :** జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ యువ నేత, మాజీ ఎంపీటీసీ చించోడు అభిమన్యు రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. నెరళ్ల పల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో ఫంక్షనల్ ఏర్పాటు చేసి గ్రామస్తుల ప్రశంసలు పొందుతున్నారు. ఆదివారం ఈ మేరకు బాలానగర్ మండల పరిధిలోని నేరళ్లపల్లి గ్రామంలో ఆలయ నిర్వాహకులు చేసిన విజ్ఞప్తి మేరకు అభిమన్యు రెడ్డి స్పందించినట్లు తెలిపారు. సుమారు నాలుగు లక్షల రూపాయల విలువచేసే మినీ ఫంక్షన్ హాల్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు నర్సింలు జమీర్ పాషా, భీమయ్య, చంద్రయ్య, బాలకిషన్, ఆంజనేయులు, అంజి, శ్రీను, కృష్ణయ్య, అంజయ్య, యాదయ్య, రాములు, లింగ్య తదితర గ్రామస్తులు అభిమన్యు రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సాగర్ డిమాండ్

**పాలమూరు మేజర్ న్యూస్ :** అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు రుణమాఫీని తూతూ మంత్రంగా కాకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చిన రైతులను పరిగణలోకి తీసుకొని రైతు భరోసా రైతులందరికీ ఇవ్వాలని ఆయన కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లాలో వందలాది మందికి టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని ప్రభుత్వం సంచార వైద్యశాల ద్వారా వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విద్యా ,వైద్యం వీటిపై అత్యంత శ్రద్ధతో ఫీజులు మరియు రోగాల బారిన పడుతున్న ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాల బారిన పడి ఇల్లు కూలిపోయిన వారికి ఎక్స్గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. వర్షాలకు గుర్రై మరణించిన గొర్రెలు పశువులకు నష్టపరిహారం అందజేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగమైన ఉదండాపూర్, వల్లూరులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి నిర్వాసిత గ్రామాలలో ప్రజలను ఆదుకోవాలని ఉదాండాపూర్, కరివేన ప్రాజెక్టుకు అధిక నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, బి చంద్రకాంత్, కడియాల మోహన్, రాజ్ కుమార్, లక్ష్మయ్య, దీప్లా నాయక్ పాల్గొన్నారు.

## నిండు కుండల నిండిన లింగల్ చేడ్ చెక్ డ్యామ్



**మద్దూరు మేజర్ న్యూస్ :** కొత్తపల్లి మండలం లింగాల్ చెడ్ వాగులో 8 కోట్ల నిధులతో ఇటీవల నిర్మించిన చేక్ డ్యామ్ గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఆదివారం నిండి వాగు పారడంతో గ్రామస్తులు పరిసర ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## వర్షభావ పరిస్థితులపై ప్రజలకు,రైతులు అప్రమత్తంగా ఉండాలి

### - రాములు యాదవ్



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలంలో గత నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందున శ్రీరంగాపూరమండల గ్రామాలల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరం అయితే తప్ప ఎవరూ బయటకు రాకూడదని శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి రాములు యాదవ్ ప్రజలకు సూచించారు. శ్రీరంగాపూర్ మండల గ్రామాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా గ్రామాలల్లో ప్రజలు కాలువలు, వాగుల ప్రవాహము పెరిగే అవకాశము ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన ఎడల సంబంధిత అధికారులకు మరియు పోలీస్ వారికి సమాచారము ఇవ్వాలని కోరారు. గ్రామాలలో ఉన్న మట్టి ఇళ్లల్లో ఉండకూడదు ప్రజలు విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లకూడదని,చిన్న పిల్లలను తల్లిదండ్రులు వర్షభావ పరిస్థితుల వల్ల ఇంటి నుండి బయటకు రాకుండా జాగ్రత్త పడాలని ఆయన తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757